# మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి ఘన స్వాగతం ..



**వరికుంటపాడు, మార్చి 18, ప్రభాతవార్త :** మేకపాటి విజయ సంకల్ప యాత్ర కు వరికుంటపాడు కు విచ్చేసిన వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి వరికుంటపాడు మండల సచివాలయాల కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పోలుబోయిన మల్లికార్జున యాదవ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చెంచల మధు, జంగం రెడ్డిపల్లి వైకాపా నేత నేలటూరి నాగరాజు ల ఆధ్వర్యంలో పూల వర్షం, డప్పుల ,టపాసుల మోతల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయనకు వాడ వాడల ప్రజలు స్వాగత సుమాంజలులు పలుకుతూ మహిళలు అఖండ విజయం సాధించాలని ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, నేతలు మాగంటి శ్రీనివాసులు, జక్కం శ్రీనివాసులు రెడ్డి, దాసరి యర్రా ఓబయ్య, ముల్లంగి శ్రీధర్, రేగలగడ్డ బంగారుబాబు యాదవ్, సర్పంచ్‌లుకొండెపోగు దిలీప్ కుమార్, ప్రతాప్‌రెడ్డి ,ప్రభాకర్‌రెడ్డి, నాగభూషణం ,వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వ పని తీరును మోదీ ప్రశంసించిన-విజయసాయిరెడ్డి



## విఫలవమైన ప్రతిపక్ష కూటమి ప్రజాగళం సభ

## ఎంపీ విజయసాయి రెడ్డి

నెల్లూరు రూరల్, మార్చి 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతిపక్ష కూటమి(తేదేపా ,జనసేన ,బీజేపి)ఆదివారం చిలకలూరిపేటలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనితీరును ప్రశంసించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైయస్సార్సీపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలో గృహనిర్మానం, మంచినీటి సరఫరా, ఆరోగ్యానికి సంబంధించిన విభిన్న పథకాలు ప్రభుత్వం యంత్రాంగం సమర్థవంతంగా అమలు చేస్తోందని ప్రధాని కొనియాడడం వైయస్సార్సీపి ప్రభుత్వం ట్రాక్ రికార్డ్ కు అద్దం పడుతోందని అన్నారు. ప్రతిపక్ష కూటమి నిర్వహించిన ప్రజాగళం సభ పూర్తిగా విఫలమయ్యిందని విజయసాయిరెడ్డి అన్నారు. సభలో కొత్త వాగ్దానాల ఊసేలేదాని, పాత వాగ్దానాలకు సంబంధించి ఎటువంటి తీర్మాణం లేదని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ఎటువంటి విజన్ ప్రస్తావనే లేదని అన్నారు. మొత్తంగా ప్రజాసమస్యలు అర్థం చేసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందారని అన్నారు. ఇది కేవలం వారి కూటమికి సంబంధించి ప్రతికూల ప్రచారం గానే మిగిలిందని అన్నారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలన



వరికుంటపాడు, మార్చి 18, ప్రభాతవార్త : త్వరలో జరుగనున్న ఎన్నికల్లో పోలింగ్ బూత్‌లలో అన్ని వసతులు కల్పించామనీ తహశీల్దార్ అరుణాదేవి అన్నారు. సోమవారం మండలంలోని కనియంపాడు బూత్‌నెంబర్ -91, జడదేవి -92 పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యా లయంలో విఆర్‌ఓలు ,సర్వేయ ర్ల, విఆర్ఎ లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అ మలులోకి వచ్చినందున విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా ఎవ్వరి విధులు వారు నిర్వహించాలనీ సూచించారు. ఒకరికి ఒకరు సహకరించుకుంటూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. స్వేచ్ఛయుత, నిష్పక్షిపాతముగా ఎన్నికలు నిర్వహించడంలో అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. డిప్యూటి తహశీల్దార్ నర్సారెడ్డి ,ఆర్ఐ సాయి కిరణ్, జూనియర్ సహాయకులు సుభాని, బిఎల్‌వోలు కేశవమూర్తి ,భానుచందర్ పాల్గొన్నారు.

# మండల నాయకులను కలిసిన విపిఆర్

విడవలూరు, మార్చి 18, ప్రభాతవార్త: జరగబోవు స్థానిక ఎన్నికల్లో కోవూరు టిడిపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని కోవూరు నియోజకవర్గ అభ్యర్థిగా నియమించారు. ఇందులో భాగంగా సోమవారం ఊటుకూరు మాజీ ఏఎంసీ చైర్మన్ విజయభాను రెడ్డి, పాశిం శ్రీహరి రెడ్డి పూండ్ల హరి రెడ్డిలను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిశారు. కొంత సేపు నాయకులతో జరగనున్న ఎన్నికలలో ప్రశాంత్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య వోలు సత్యం రెడ్డి, కామేశ్వరమ్మ, బావనమ్మ, పాల జనార్ధన్ తాటిపర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# ఏ2 సొంతూరికి ఏదో చేస్తాననడం హాస్యాస్పదంగా ఉంది



నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం ఈడీ కేసుల్లో ఏ2 ముద్దాయిగా ఉన్న విజయసాయిరెడ్డికి ఇప్పుడు తన సొంతూరు గుర్తుకి వచ్చినట్లు ఉందని, నెల్లూరు ఎంపీగా గెలుపొందేందుకు ఇలాంటి విచిత్రమైన మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ అన్నాడు. సోమవారం నగరంలోని బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొని, ప్రతి దుకాణం వద్దకు వెళ్ళి టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యే గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో గుర్తుకురాని విజయసాయిరెడ్డికి సొంతూరు ఇప్పుడు గుర్తుకు వచ్చిందంటే అది రాజకీయ లబ్ధి కోసమేనని ఆరోపించాడు. ఐదేళ్ళు అధికారంలో ఉన్న మీరు ఇప్పటి వరకు ఏమి అభివృద్ధి చేశాడని నారాయణ ప్రశ్నించాడు. విజయసాయిరెడ్డిలాగా నేను మాటలు చెప్పే మనిషిని కాదని, నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నేనేంటో చూపిస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యంత అవినీతికి పాలుపడిన కాకాణి ని దేవుడు కూడా రక్షించలేడు



పొదలకూరు మార్చి 18 ప్రభాతవార్త రాష్ట్రంలో ఏ మంత్రి తెగించని అవినీతికి పాలుపడిన రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అవినీతిని దేవుడు కూడా క్షమించడని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. పొదలకూరు మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ప్రాంతాలైన సోమవారం పర్యటించారు. బ్లాస్టింగ్ జరుగుతున్న ప్రాంతాలు యదేచ్ఛగా తరలించేందుకు సిద్దంగా ఉన్న క్వాజ్ మెటీరియల్ దగ్గరకు చేరి అక్రమంగా ఈవిధంగా మైనింగ్ జరుగుతుంటే అధికారులలో ఎందుకు చలనం రావడం లేదని నిలదీశారు. స్పందనాలో ఇచ్చిన అర్జీలకు చర్యలు శూన్యమని అన్నారు. పొదలకూరు మండలంలో మొగళ్లూరులో అక్రమంగా మైనింగ్ యదేచ్ఛగా తరలిపోతుందని సాక్షాలు ఆధారాలతో చూపిస్తున్నా పట్టించుకునే నాదుడే లేదని ఇది వైసిపి ప్రభుత్వ పనితీరు అని ఆయన విమర్శించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేస్తు నాలుగు వేల కోట్లు దాట వేసిన వ్యక్తిగా పేరు పొందాడని ఇది అందరికి తెలిసిన సత్యమేనని అన్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి ... నీ హితం కోరి చెబుతున్నాను సంపాదించిన సొమ్ము జ్ఞానం తెలుసుకొని పేదలకు పంచి పాపాన్ని విముక్తి చేసుకో! లేకపోతే ఆ దేవుడు కూడా నిన్ను క్షమించడని ఫలితం గోరంగా అనుభవిస్తావని ఆయన ఆవేశంతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడు అమలులో వున్నప్పటికి అధికారులకు

ఈవిషయం తెలియజేసినా కలెక్టర్ యాక్టింగ్ చేస్తున్నాడని ఎద్దేవ చేశాడు. మొగుళ్లూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ దందాను మొత్తం వీడియా రికార్డు చేశామని ఒక్కరాయి కూడా ఇక్కడ నుండి దాటించినా ఒరుకునే ప్రసక్తిలేదని సోమిరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఆధారాన్ని ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకొని వెళుతున్నామని అన్నారు. వెంకటాచలం మండలంలో గ్రావిల్ నుండి ఈ రోజు మొగళ్ళూరులో మైనింగ్ వరకు ఐదు సంవత్సరాలలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి నాలుగు వేల కోట్లకు పైగా దోచాశాడు. అయినా చాలని కాకాణి దురశాతో తెగపడుతున్నాడని ఎందుకు ఈ పనిచేస్తున్నాడో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవ చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 90 వేలకు పైగా నివాసాలు న్నాయని వాటిలో 20 వేల ఇళ్ళను మినహాయించి మిగిలిన 70 వేల ఇళ్ళకు ఇంటికి 2 లక్షలు చొప్పున పంచిన ఆయనకు జరిగే నష్టం లేదన్నారు. 14 వందల కోట్లు ప్రజలకు పంచేసి ఎన్నికలకు దూరంగా ఉండు నువ్వుచేసిన పాపలకు అప్పుడైనా దేవుడు నిన్ను క్షమిస్తాడేమో అని సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి ఆవేశంగా మాట్లాడారు. అత్యంత అవినీతి పిశాచి అయిన కాకాణికి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆ జగన్‌మోహన్‌రెడ్డి ఎలా అవకాశం కల్పించాడో పాలు పోవడం లేదన్నారు. చివరగా కాకాణి గోవర్ద న్‌రెడ్డికి రాజకీయంగా పోయే కాలం దగ్గరపడిందని అన్నారు. ఇక భగవంతుడు కూడా ఆయనను కాపాడలేదని ఇది యదార్ధమని చరిత్ర సాక్ష్యాలు చెబుతుందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు, మండల ,పట్టణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రశాతంగా ప్రారంభమైన పది పరీక్షలు

























ఫోటోలు: నందా మాల్యాద్రి

## ఆర్ఎస్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంప్




**బిట్రగుంట, మార్చి 18 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో గౌరవరం గ్రామంలో ఏడు రోజుల పాటు ప్రత్యేక సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. జెఎన్‌టియు అనంతపురం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. తొలి రోజు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, పలు చోట్ల పరిసరాల శుభ్రత కార్యక్రమం చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధిక, సచివాలయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్‌కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాపూరులో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరిక్షలు



**రాపూరు,మార్చి18ప్రభాతవార్త** రాపూరు మండలంలో సోమవారం పదవ తరగతి పరిక్షలు తొలిరోజు ప్రశాంతగా ప్రారంభమైన్లు మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు తెలిపారు. మండలంలో మొత్తం 475 మంది పరిక్షలకు హాజరు కావాల్సి వుండగా 459 మంది విద్యార్దులుపరిక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. రాపూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 170 మందికి సంబందించి 171 మంది, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 179 మందికి గాను 174 మంది, కండలేరు జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో 117 మందికి 114 మంది విద్యార్దులు తోలి రోజు పరిక్షకు హాజరైనట్లు తెలిపారు.రాపూరులోనిపరిక్షా కేంద్రాలను తహశిల్దార్ వెంకటస్వామి తనిఖీ చేశారు. జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు కూడా రాపూరు పరిక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు యంఇఒ తెలిపారు.

## వీపిఆర్‌ని కలిసిన మేకల



**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, మాజీ కార్పొరేటర్ మేకల నరేంద్రరెడ్డి, సోమవారం నగరంలోని మాగుంటలే అవుట్‌లో ఉన్న వేమిరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకగా కలిసిన శాలువా కప్పి, సన్మానించారు.

## కూటమికి మద్ధతునివ్వండి



**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలకి మద్ధతుని ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కోరారు. సోమవారం నగరంలోని 16వ డివిజనులో నారాయణ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తాళ్ళపాక అనూరాధతో కలిసి పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి మూడు కలయికతోనే సాధ్యం అవుతుందన్నాడు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీపిఆర్‌తో భేటి అయిన వాకాటి, పుట్టేటి



**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలతో, సోమవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వీపిఆర్ నివాసంలో భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర పలుమోర్చాల ఉపాధ్యక్షుడు పుట్టేటి సురేంద్రరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని జరుగుతున్న రాజకీయాలపై చర్చించుకున్నట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో నన్ను ఎంపీగా, నా సతీమణిని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని వారిని వీపిఆర్ కోరాడు. మీ గెలుపు కోసం నిరంతరం బీజేపీ తరపున మా మద్ధతు నూటికి నూరు శాతం ఉంటుందని వారు ఆయనకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీలు నాయకులు ఉన్నారు.

## 24న ఆర్యవైశ్యులతో కావ్య కృష్ణారెడ్డి పరిచయ సభ



**కావలి, మార్చి 18 ప్రభాతవార్త** ఈ నెల 24వ తేది ఆర్యవైశ్యులతో కావలి అసెంబ్లీ టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి పరిచయ కార్యక్రమం వుంటుందని ఆర్యవైశ్య నేతలు తెలిపారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో సోమవారం బ్రోచర్‌ని విడుదల చేశారు. కావలి పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో 24వ తేది సాయంత్రం 6 గంటలకు పరిచయ వేదక ప్రారంభమవుతుందన్నారు. ఈ బ్రోచర్‌ను కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నేతలు మాట్లాడారు. కావలి అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదన్నారు. భవిష్యత్‌లో కావ్య కృష్ణారెడ్డి మనకు అన్ని రంగాలలో సహాయ సహకారాలు, అండగా మన కోసం నిలబడాలని పలు ముఖ్య విషయాలు ఒక ఇష్టాగోష్టిగా చర్చించేందుకు ఒక వేదికగా కలవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. వాసవీ మాత ముద్దుబిడ్డలైన ఆర్యవైశ్యులు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేసేందుకు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం రోజు కావడంతో అన్ని కేంద్రాల వద్ద విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల హడావిడి కూడా ఎకునకవగా కానవచ్చింది. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. ప్రతి పరీక్షా కేంద్రం ప్రాంగణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధంగా ఉన్నారు. కోవూరు మండలంలోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, జేబీఆర్ ప్రభుత్వ పాఠశాల , సెయింట్ పాల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల , వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాల , ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం ఐదు కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయి. మొత్తం ఈ పరీక్షలకు 816 మంది హాజరు కావాల్సి ఉండగా.. 879 మాత్రమే హాజరయ్యారు. 37 మంది ఈ పరీక్షకు హాజరు కాకపోవడం గమనార్హం.

## కావలిలో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం



**కావలి రూరల్ , మార్చి 18 ప్రభాతవార్త** కావలి పట్టణం, రూరల్ మండలంలోని పలు పాఠశాలలోని పరీక్షా కేంద్రాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరిగాయి.సమయానికి విద్యార్థిని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకుని తమకు కేటాయించిన గదులకు వెళ్లారు. పరీక్షా కేంద్రాల బయట పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. పరీక్షా కేంద్రాలలో కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు,విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. తొలి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

## చేజర్లలలో ప్రశాంతం పదోతరగతి పరీక్షలు ప్రారంభం



**చేజర్ల మార్చి 18 ప్రభాతవార్త** చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని చేజర్ల తహాసిల్దారు కె గోపికృష్ణా పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో విద్యార్దులకు కనీస వసతులు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. విద్యార్దులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. పరిక్షా కేంద్రానికి వెళ్లే ముందు విద్యార్దులు అందుబాటులో ఉన్న ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. పరీక్షాలు బాగా వ్రాయాలని దేవుని ప్రార్దించారు. విద్యార్దులు గంటముందే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. వారితోపాటు తల్లిదండ్రులు, సంరక్షలు కూడా రావడంతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. చేజర్లలలో మూడు పరీక్షా కేంద్రాలలో విద్యార్దులు పరీక్షలు వ్రాశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యాన్ జూనియర్ కళాశాల, చేజర్ల జిల్లా పరిషతన ఉన్నత పాఠశాల కాగా మొత్తం 460 మంది విద్యార్దులు పరీక్ష వ్రాశారు.

## రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



**నెల్లూరు టౌన్, మార్చి 18, ప్రభాతవార్త** ఆదివారం కూలీ పనులకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ వర్కింగ్ చైర్‌పర్సన్ వైకుంఠ రామకృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నెల్లూరులోని అంబేద్కర్ భవన ప్రాంగణంలో మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబాలు రోడ్డున పడ్డారని ఆయన పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి శాశ్వత ప్రాతిపదికన ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పనుల కోసం నెల్లూరు జిల్లా నుంచి వలస వెళ్లి జగిత్యాల జిల్లాలో పనులు చేసుకుంటూ పొట్ట గడుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాకు కొండ సముద్రం గ్రామానికి చెందిన బడికల వేణుగోపాల్ పనులకు మేస్త్రిగా ఉంటూ శ్రీకాంత్ వెంకటేష్‌లను మోటార్ బైక్‌పై పోతుండగా విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదం సంభవించి మృతి చెందారని ఆయన పేర్కొన్నారు. దీంతో ఆ కుటుంబాలు అనాథలు అయ్యారని అందువల్ల ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. వేణుగోపాల్‌కు భార్య 7 సంవత్సరాలు, 4సంవత్సరాలు వయసు కలిగిన ఇద్దరు కుమారులు ఉన్నారని, పిల్లలు ఇద్దరిని చదివించే బాధ్యత ప్రభుత్వం చేపట్టి ఆ పిల్లల తల్లికి జీవనోపాధి కల్పించాలని ఆయన కోరారు.

## హైరిస్క్ గర్భిణీలను మొదట దశలోనే గుర్తించాలి

**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** హైరిస్క్ గర్భిణీలను తొలిదశలోనే గుర్తించి వారి ఆరోగ్య సమస్యలను అదుపు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య ఆదేశించాడు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హైరిస్క్ గర్భిణీల ఆరోగ్య జాగ్రత్తల ప్రమాణాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణని రెండు బ్యాచ్‌లుగా చేసి, రెండురోజులు నిర్వహిస్తామని పెంచలయ్య తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో గర్భిణీలని గుర్తించి వారికి రక్తహీనత, మధుమేహం, అధిక రక్తపోటులాంటి వ్యాధులని నియంత్రించాలన్నాడు. వారికి పోషకాహార ప్రాధాన్యత, సకాలంలో వైద్య పరీక్షల ఆవశ్యకతను గురించి తెలియచేస్తే, మాతా శిశుమరణాలను గణనీయంగా తగ్గించవచ్చన్నాడు.డిఎల్‌ఎటీఓ డాక్టర్ ఖాదర్‌వలి, డాక్టర్ దయాకర్, సీహెచ్ కిరణ్, డాక్టర్ సెలీనాకుమారి, పవన్‌రెడ్డి, డాక్టర్ కావ్య, శ్రీనివాసరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలులో వున్న యధేచ్చగా గ్రావెల్ మాఫియా



కావలి, మార్చి 18 ప్రభాతవార్త ఎన్నికల కోడ్ అమలులో వున్నా యథేచ్ఛగా గ్రావెల్ మాఫియా జరుగుతుందని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణంలో సోమవారం ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా బడుగు వర్గాల భూములలో విచ్చలవిడిగా తవ్వుకొని కోట్ల రూపాయలు గడిస్తున్నారని తెలిపారు. స్థానిక విఆర్వోలు, తహశీల్దార్లు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో గ్రావెల్ మాఫియా ఇంకా రెచ్చిపోతుందన్నారు. ఆమలూరులో 363 సర్వే నెంబరులో 300 ఎకరాలకు పైగా ధ్వంసం చేసి గ్రావెల్‌ను ఎత్తుకుని అమ్ముకుంటున్నారన్నారు. అలాగే కౌరుగుంట దగ్గర 200 ఎకరాలు, తిప్ప దగ్గర 150 ఎకరాలు, బుడమగుంట దగ్గర 100 ఎకరాలు, కడనూతల చెరువులో యధేచ్ఛగా గ్రావెల్ తవ్వుతూ విచ్చలవిడిగా గ్రావెల్ మాఫియా కొనసాగిస్తుందన్నారు. గ్రావెల్ ట్రక్కులు కాలనీల గుండా వెళ్లడంతో ఎస్సీ,ఎస్టీల కాలనీలలో నిద్రలేకుండా వుందని తెలిపారు. ప్రతి గ్రావెల్ తవ్వకందారుడిని ప్రశ్నిస్తే తహశీల్దార్ అనుమతి ఇచ్చారని చెబుతున్నారన్నారు. ఈ విధంగా పేదలకు భూపంపిణీకి పెట్టిన వెయ్యి ఎకరాలు అధికార పార్టీని అడ్డంపెట్టుకుని ధ్వంసం చేశారన్నారు. ఇప్పటికీ కొనసాగుతుందన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినా లెక్కచేయడం లేదన్నారు. ఎక్కడ గ్రావెల్ తవ్వినా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆ తహశీల్దార్లు బాధ్యులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడమగుంట, ఆమలూరు ప్రజలు పాల్గొన్నారు. కోవూరు బాబు, సాల్మన్, కాకి వెంకయ్య,జెడ్డా వాసు, బంగారయ్య, బుడమగుంట కాలనీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గునుకుల



నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త- వైద్యం కోవూరు నియోజ కవ ర్గంలో తెలుగుదేశం పా ర్టీ అభ్యర్థిగా పోటీ చేస్తు న్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని, సోమవారం నగ రంలోని మాగుంట లేఅ వుట్‌లో ఉన్న వేమిరెడ్డి నివాసంలో, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆమెకి శాలువా కప్పి, పూలబొక్కేని అంద చేసి సన్మానించాడు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో వైసీపీ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల పక్షాన పోరాటం చేస్తూంటే, ఆపార్టీ నేతలు మాపై అనేక కేసులు పెట్టారన్నాడు. అయినా వెనుకంజ వేయకుండా నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తున్నామని, ఈ తరుణంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పడిందన్నాడు. ఈ కూటమి కేవలం రాష్ట్ర, ప్రజల అభ్యున్నతికి ఏర్పడిన కూటమి అన్నాడు. ఈ కూటమి నుంచి కోవూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి మద్ధతుగా ఆమెని గెలిపించుకుంటామని గునుకుల తెలిపాడు.ఆమెకి శుభాకాంక్షలు తెలియచేశాడు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉన్నారు.

## జనతాపేటలో మోపెడ్ చోరీ

**కావలి, మార్చి 18 ప్రభాతవార్త** కావలి పట్టణం జనతాపేటలో నివసిస్తున్న పసుపులేటి మమత స్కూటిని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. సోమవారం టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

In The Court of The 1st Addl. Senior Civil Judge:: Nellore
I.P.No.6/2024
Kamireddy Srinivasulu Reddy ...Petitioner
Vs
1. Boddu Malla Reddy
2. Ketha Subba Reddy
3. Arava Penchala Reddy
4. Challa Rajamma
5.Allampati Raghurami Reddy
6. Rapuru Sudhakar Reddy
7. P.Vijayamma
8.S.Venkateswarlu@Studio Venkateswarlu
9. Patti Seenaiah
10. Chandra Nagabhushanam
11. Bedusupalli Seshulu Naidu
12. Bedusupalli Ananda Naidu
13. Bedusupalli Venkata Subbaiah
14. Bedusupalli Paramati Subbarayudu
15. Chinthamreddy Lavanya
16.Chinthamreddy Jangam Reddy
17. Parlpalli Chenna Reddy
18. Bommavaram Janardhana Reddy
19. Manchalapalli Radha ...Respondents
జనరల్ నోటీసు
పై నెంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో డెటార్ I.P.No.6/2024ను దాఖలు చేసియున్నందున, సదరు I.P. పై ఎవ్వరికైనను ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది:25-03-2024న వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.
సజ్జల శ్రీరాములు., B.Com., B.L., పిటిషనరు తరపు అడ్వొకేట్, నెల్లూరు.

## మొదటి రోజు పదవ తరగతి పరీక్షలకు 20 మంది గైర్హాజరు



కొండాపురం, మార్చి 18 ప్రభాతవార్త కొండాపురం మండలంలో 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 20 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. మండలంలోని జెడ్పీ హైస్కూలులో 143 మంది పరీక్షలు రాయాల్సి వుండగా 133 మంది, మోడల్ స్కూల్‌లో 185 మంది రాయాల్సి వుండగా 175 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొండాపురం ఎస్ఐ మహేంద్ర, సిబ్బంది చర్యలు తీసుకున్నారు.మొదటి రోజు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

## ప్రశాంతంగా 10వ తరగతి పరిక్షలు ప్రారంభం

**వింజమూరు,మార్చి18,ప్రభాతవార్త** : వింజమూరులో సోమవారం 10వ తరగతి పబ్లిక్ పరిక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వింజమూరులో 4పరిక్షా కేంద్రాలుండగా వింజమూరు బాలుర ఉన్నత పాఠశాలలో 139మంది హాజరుకాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. వికాస్ విద్యావిహార్ ఉన్నతపాఠశాలలో 163 మందికి 161మంది హాజరయ్యారు. శ్రీచైతన్య పాఠశాలలో 179మందికి గాను 178మంది హాజరయ్యారు. నారాయణ పాఠశాలలో 188మందికి గాను 178మంది హాజరయ్యారయ్యారని ఆయా పాఠశాలల చీఫ్ అధికారులు మాలకొండయ్య , బాలభాస్కర్, మాలకొండయ్య, అంకయ్యలు తెలిపారు. పరిక్షా కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## నేడు విజయ సంకల్ప యాత్ర



వింజమూరు,మార్చి18,ప్రభాతవార్త :వింజమూరులోని సచివాలయం- 5పరిధిలోని బొమ్మరాజు చెరువు, వింజమూరు బిసికాలనీ, సుజాతనగర్, జిబికెఆర్ ఎస్టీకాలనీల్లో వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న విజయసంకల్ప యాత్రను ఉదయగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల రణక్షేత్రానికి ఉదయగిరి వైసిపి అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి బరిలో నిలిచి నియోజకవర్గంలోని అన్ని మండల పరిధి గ్రామాలో ్ల విజయ సంకల్ప యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని అందులో భాగంగా 5వ సచివాలయ పరిధిలో మంగళవారం సాయంత్రం 4గంటల నుండి ఈయాత్రను నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీటిసి సభ్యులు , ఎంపిపి , సొసైటీ చైర్మెన్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు , వైసిపి కి చెందిన వివిధ విభాగాలకు చెందిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నడికుడి..శ్రీకాళహస్తి రైల్వేలో భూములకు మార్కెట్ ధర చెల్లించాలి

**రాపూరు,మార్చి18ప్రభాతవార్త** నడికుడి..శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ధర కాకుండా ప్రస్తుతంమార్కెట్‌లో వున్న ధర ప్రకారం పరిహారం చెల్లించాలని రాపూరు మండలంలోని ఆధూరుపల్లి గ్రామానికి చెందినపలువురు రైతులు సోమవారం నెల్లూరు ఆర్డీఓకు వినతి పత్రం సమర్పించారు. గతంలో క్రిష్ణపట్నం..ఓబులాపురంరైల్వే నిర్మాణ సమయంలో రైతులకు ఎకరాకు రూ.6 లక్షల పరిహారం 2012లో చెల్లించడం జరిగిందన్నారు. కానిప్రస్తుతం రైల్వే నిర్మాణానికి సేకరిస్తున్న భూములకు ఎకరాకు రూ. 3.80 వేలు చొప్పున కార్యలయంలో చెక్కులుతయారు చేయడం ఈ ప్రాంతంలోని రైతులకు ఒప్పందం కాదన్నారు. ప్రస్తుతం తెలుగుగంగ ద్వారా కాలువలుఏర్పాటు చేయడంతో ఇక్కడి భూములు డెల్టా భూములుగా మారి ఏడాదికి రెండు సార్లు పంట సాగుబడి చేసుకుంటున్నామన్నారు. ఇటువంటి భూములకు ప్రభుత్వం ధర ప్రకారం పరిహారం చెల్లించడం సరికాదన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలోఎకరా ధర రూ.20 లక్షల నుండి రూ.25 లక్షల వరకు పలుకుతుందన్నారు. కావున తమకు బహిరంగ మార్కెట్‌లో భూములకు ఎంత విలువ వుందో పరిశీలించి తదనుగుణంగా పరిహారం చెల్లించాలని కోరారు.

## మరోసారి అవకాశం ఇవ్వండి



బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాలు, అబివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలనిబుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కౌన్సిలర్ షేక్ షాహుల్ ప్రజలను కోరారు. 5 వవార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఆయన జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమపథకాలు వస్తున్నాయా లేదా అని ఆరా తీశారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనుల గురించి ఆయన వివరించారు. ఎమ్మెల్యేగా మరోసారి ఆయనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

## అంబేద్కర్ భవనానికి మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించండి



**నెల్లూరు టౌన్, మార్చి 18, ప్రభాతవార్త** జిల్లా కేంద్రమైన నెల్లూరులోని కొండాయ పాలెం గేట్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనానికి మరమ్మత్తులు చేసేందుకు నిధులు మంజూరు చేయించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ జిల్లాశాఖ వర్కింగ్ చైర్‌పర్సన్ వైకుంఠం రామకృష్ణయ్య సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కే.రమేష్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. వర్షాలు కురిసినప్పుడల్లా అంబేద్కర్ భవనంపై కప్పు కారుతుందని, దీంతో కొంత మేరకు అసౌకర్యం కలుగుతుందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాలు 1980లో నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభం కాబడిందని ఆయన తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ భవనానికి ఎలాంటి మరమ్మత్తులు చేపట్టలేదని ఆయన డిడి దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుకెళ్లారు. అంబేద్కర్ భవనం ప్రాంగణంతోనే దక్షిణం వైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ కార్యాలయానికి ఉత్తర భాగంగా ఎస్సీ, ఎస్టీ,ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనానికి గదులు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఈ భవన ప్రాంగణంలోనే గ్రంధాలయం కూడా ఏర్పాటు చేసి ఉన్నారని ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా వర్షాలకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యామని ఆయన ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏప్రిల్ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఉత్సవాలకు ముందే నిధులు మంజూరు చేసి అంబేద్కర్ భవనానికి మరమ్మత్తులతో పాటు రంగులతో సిద్ధమయ్యేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కి కూడా వినతిపత్రాన్ని అందజేసినట్లు రామకృష్ణయ్య తెలిపారు.

## అందరిని కలుపుకుని ముందుకు సాగుతా



**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** పార్టీ గెలుపుకోసం విభేదాలు అనే వాటికి తావులేకుండా, దినేష్‌తోపాటు, ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు సాగుతామని కోవూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డిల వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు భేటీ అయ్యారు. వీపిఆర్ దంపతులను శ్రీనివాసులురెడ్డి, దినేష్‌రెడ్డి వీపిఆర్‌లకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలను అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు పోలంరెడ్డి కుటుంబం నుంచి ఎలాంటి సహకారం ఉంటుందో, మా నుంచి కూడా అలాంటి సహకారాన్ని అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చామని తెలిపారు. కార్యకర్తలకు నుంచి ఫోన్ కాల్‌కి అందుబాటులో ఉంటామన్నారు. రానున్న ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా, ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు ఎంపీగా గెలిపిస్తే, కోవూరు ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. దినేష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయం మేరకు ప్రశాంతిరెడ్డికి సంపూర్ణ మద్ధతు ఇస్తున్నానన్నాడు. రానున్న ఎన్నికల్లో ఆమె గెలుపుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నాడు.

## చరిత్ర సృష్టిస్తా



**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి నుంచి అతిపెద్ద మెజార్టీతో నేను ఎమ్మెల్యేగా గెలిచి, చరిత్ర సృష్టిస్తానని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపాడు. సోమవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, రూరల్ నియోజకవర్గంలోని కొండ్లపూడి గ్రామ సర్పంచ్ ఏకుల శాంతకుమారితోపాటు ఇద్దరు వార్డు సభ్యులు, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడ్ వెలువడిందని, ఇక రూరల్‌లో వైసీపీ జెండా పట్టుకునేవారు ఒక్కరు కూడా ఉండరన్నాడు. రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నాడు. ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఏ ఒక్క అధికారి కూడా వైసీపీ నాయకుల మాటలు వినడం లేదని శ్రీధర్‌రెడ్డి అన్నాడు. ఈ కార్యక్రమంలో ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, వెడిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్, ఒంటేరు విజయ్‌కుమార్, ఒంటేరు రవి, ఎస్ లావణ్య, ఒంటేరు మధు, వేడిచర్ల రామయ్య, ఉప్పాల చిన్నబ్బయ్య, పఠాన్ ఖాదర్‌వలి, షేక్ సయ్యద్‌బాబా, కోటయ్య, కిష్టయ్య, పి అశోక్, ప్రశాంత్, టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ ప్రసన్నుడి హుండీ ఆదాయం 10,19,741 రూపాయలు

**బిట్రగుంట, మార్చి 18 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవరం రెండు నెలలకు సంబంధించి హుండీ లెక్కింపు జరిగినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి,ఇవో అరవ రాధాకృష్ణలు తెలిపారు. హుండీ లెక్కింపు ద్వారా 10 లక్షల 19 వేల 741 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు వివరించారు.

## ఘనంగా కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం

కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త : కోవూరులోని కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో ఆలయ కుంభాభిషేక వమా సంప్రోక్షణ ఉత్సవ కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఆగమ శాస్త్ర ప్రకారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు సోమవారం ఆలయంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, అంకురారోపణ, తదితర కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో రుత్వికులు విజయరాఘవాచార్యుల ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు కాటంరెడ్డి అనీషమ్మ, నల్లపరెడ్డి అన్నపూర్ణమ్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దిగ్విజయంగా కిమ్స్‌లో నూతన ఐవీఎల్ ప్రొసీజర్




నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం గుండె కరోనరీ అర్టీరీ రెండు బ్లాకులు కాల్షియంతో నిండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఓ రోగికి ఐవీఎల్‌హ అనే అధునాతన కొత్త చికిత్సని అందించి ప్రాణాలను కాపాడమని కిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసరాజు తెలిపాడు. సోమవారం ఆ చికిత్సతో కోలుకున్న రోగితో కలిసి ఆ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా గుడిమెల్లపాడుకి చెందిన 75ఏళ్ళ రోగికి గుండె నొప్పి రావడంతో ఒంగోలులో యాంజియోగ్రామ్ చేయించుకున్నాడన్నారు. అక్కడి వైద్యులు రిస్క్ తీసుకునేదానికి సిద్ధపడకపోవడంతో, ఈనెల 14న రోగి నెల్లూరులోని కిమ్స్ ఆసుపత్రికి వచ్చాడని తెలిపాడు. గుండె కరోనరీ అర్టీరీ బ్లాకుల్లో ఉన్న అధిక కాల్షియం తొలగించాలంటే బైపాస్ సర్జరీ తప్పదన్నాడు. వయస్సు రీత్యా ఆపేరషన్ లేకుండా కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఐవీఎల్ (ఇంట్రావాస్క్యులర్ లిథోట్రిప్సి) అనే కొత్త ప్రక్రియ ద్వారా బ్రేక్ చేసి స్టంట్స్ వేశామన్నాడు. మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఇలాంటి అరుదైన ప్రొసీజర్‌ని నెల్లూరులో మొదటసారిగా విజయవంతంగా చేశామని ఆయన వివరించాడు. రోగిని డిశ్చార్జి చేస్తున్నామని పేర్కొన్నాడు. ఈ సమావేశంలో ఆ ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ అధికారి డాక్టర్ సతీష్‌కుమార్, అనస్థీషియన్ డాక్టర్ నరేష్, ఆసుపత్రి ఈడీ గిరినాయుడు, కార్డియాలజీ డాక్టర్లు పాల్గొన్నారు.

## జగనన్న మరొకసారి సిఎంగా అవకాశం ఇవ్వండి



**చేజర్ల మార్చి 18 ప్రభాతవార్త** రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి అందించనటువంటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరు మరొకసారి జగనన్నను సిఎంగా చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా చేజర్ల మండలంలో సోమవారం పాడేరు,బివి కండ్రిక ,చీర్ల వారి కండ్రిక, చిత్తలూరు గ్రామాలలో విజయిభవ యాత్రను నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతు సంక్షేమం అభివృద్ధిని పేద ప్రజలందరికి అందించిన ఘనత జగనన్నకు దక్కుతుందని అన్నారు. గ్రామాలలో వైకాపా ప్రభుత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే జగనన్నను ఆశీర్వదించి ప్రజలందరు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సూచించారు.అలాగే గ్రామస్తులు పలు సమస్యలు విన్నవించడంతో పాడేరు,బోడిపాడు రహదారి అలాగే చెరువుకట్ట మరమ్మత్తులు ముస్లింలకు సంబందించిన స్మశాన వాటిక సిమెంట్‌రోడ్లు సైడు కాలువలు అన్నింటిని మరలా శాసనసభ్యుడుగా ఎన్నికైన తరువాత అన్ని పనులు పూర్తి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పీర్ల పార్ధసారది, ఎంపిపి తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి,వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్రోపాలిటన్ సిటీగా తయారు



నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి, దాంతోపాటు మాజీమంత్రి పొంగూరు నారాయణని గెలిపించుకుంటే, నగరాన్ని మెట్రోపాలిటన్ సిటీగా నారాయణ తయారు చేస్తాడని పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు శరణి అన్నారు. సోమవారం నగరంలోని 8వ డివిజను నవాబుపేటలోని పలు ప్రాంతాల్లో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో శరణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో మంత్రిగా నారాయణ ఉన్నప్పుడు 47వేల టిడ్కో గృహాలను నిర్మించిన ఘనత నారాయణకే దక్కుతుందన్నారు. దోమల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని రూ.550కోట్లను తీసుకొచ్చి, ఆ పనులను 90శాతం పూర్తిచేశాడని, ఎన్నికల కోడ్ రావడంతో ఆ పదిశాతం పనులు ఆగిపోయాయన్నారు. మిగిలిన పనులను ఈ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని ఆమె ఆరోపించింది. నారాయణ గెలిస్తే నగరంలో అభివృద్ధి పరుగులు తీస్తుందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం దుకాణంలో చోరికి యత్నం



సంగం మార్చి 18 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని మద్యం దుకాణంలో అర్ధరాత్రి సమయంలో చోరియత్నం జరిగింది. విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలాన్ని సిఐ రవికుమార్,ఎస్ఐ నాగార్జునరెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వాచ్‌మెన్‌ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్ధరాత్రి సమయంలో వాచ్‌మెన్ అప్రమత్తం కావడంతో దుండగులు ఇన్నోవా కారులో పారారైనట్లు పోలీసులకు వాచ్‌మెన్ తెలిపారు.మద్యం దుకాణంలో ఉన్న ఐదున్నర లక్షల నగదు చోరికి గురికాకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. క్లూస్‌టీం అధారాలు స్వీకరిస్తుంది.

## రాజకీయ ప్రకటనల కోసం ఎం.సి.ఎం.సి అనుమతి తప్పనిసరి ..పెయిడ్ న్యూస్ నిశిత పరిశీలన




**నెల్లూరు అర్బన్,మార్చి18ప్రభాతవార్త** సాదారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న ఎం.సి.ఎం.సి కమిటీ మీడియా సెంటర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి హరినారాయణన్ సందర్శించి దిశా నిర్దేశం చేశారు. ఎం.సి.ఎం.సి సభ్యులతోసమావేశం నిర్వహించారు. ఎన్నికల కమీషన్ ఈ పర్యాయం పెయిడ్ న్యూస్,సోషల్ మీడియా పై గట్టి నిఘావుంచిందన్నారు. అందువల్ల ఎం.సి.ఎం.సి కమిటీ అప్రమత్తంగా వుండి పెయిడ్ న్యూస్‌ను పర్యవేక్షించాలన్నారు.ఎలక్ట్రానిక్ మిడియాలో ప్రసార అనుమతి కోసం వచ్చే పోలిటికల్ అడ్వర్‌టైజ్‌మెంట్లను ఎన్నికల కమీషన్ నియమ నిభందనల మేరకు వున్నాయో లేదో పరిశీలించి ప్రీ సర్టిపికెట్ చేయాలన్నారు. సర్టీఫికేషన్ కోసం వచ్చే ధరఖాస్తులను వరుస క్రమం ప్రకారంల అనుమతి మంజూరు చేయాలన్నారు. అందుకు అనుగుణంగా రిజిస్టర్‌లు నిర్వహించాలన్నారు.ఎం.సి.ఎం.సి అనుమతి లేకుండా ప్రసారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎన్నికలకు సంబందించిన సమాచారాన్ని మీడియా సెంటర్‌లో అందుబాటులో వుంచి మిడియాకు సమయానికి అందజేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న, ఫీల్డ్ పబ్లిసిటి అధికారి పి.నాగసాయి సూరి,డిఐపిఆర్‌ఓ కే.సదారావు, సీనియర్ పాత్రికేయులు వి.నరసింహులు, సోషల్ మీడియా ప్రతినిధి ఎస్. విక్రమ్ అహ్మద్, సమాచార పౌరసంబందాల శాఖ అధికారులు,సిబ్బంది తదితరు లున్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో పాల్గు మాస సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, భక్తులు ఉన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన విషయాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎక్కడా కూడా రాజకీయ పార్టీల నాయకుల హోర్డింగులు, పోస్టర్లు, జెండాలు లేకుండా తమవంతుగా సహకరించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన సూచనలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండి ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే అటువంటి వారు ఓటు నమోదు చేసుకునేందుకు ప్రస్తుతం అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 15వ తేది వరకు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందో లేదో పరిశీలించుకుని లేని పక్షంలో మాత్రమే ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్‌సీసీ, 16 బృందాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమ వద్ద ఫారం 6కు సంబంధించి 1300 ఓట్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికే చెక్‌పోస్టులు ఏర్పాటుచేశామన్నారు. రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో 50వేలకు మించి డబ్బులు తీసుకెళ్లాలంటే అందుకు సంబంధించి పూర్తి వివరాలు ఉండాలన్నారు. లేకపోతే సీజ్ చేస్తామన్నారు. ప్రస్తుతం సభలు, ర్యాలీలు నిర్వహించాలంటే అనుమతి ఉండాలన్నారు. ఎక్పండిచర్ నోడల్ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచించిన ప్రకారమే ఖర్చులు పెట్టాలని, ప్రతీరోజూ ఆ ఖర్చుల వివరాలు కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయశ్రీ, ఎక్పండిచర్ నోడల్ అధికారి లక్ష్మీరెడ్డి, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, వైసీపీ, తెలుగుదేశం, బీజేపీ, సీపీఎం, సీపీఐ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## 20న ఆత్మీయ సమావేశం



నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం కోవూరు నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఈనెల 20న ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుటుంబంతో భేటీ అయిన అనంతరం ఆమె విలేఖరులకు ఈ విషయాన్ని తెలియచేశారు. ఈ ఆత్మీయ సమావేశానికి ప్రతి నాయకుడు, కార్యకర్త పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న కంచర్ల




**సంగం మార్చి 18 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికి చెందిన కంచర్ల నారాయణ నాయుడు టిడిపి తీర్థం పుచ్చుకున్నాడు. మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కంచర్లకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నారాయణనాయుడు మాట్లాడుతు మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గెలుపుకోసం కృషి చేస్తానని అలాగే ఎంపి అభ్యర్థి గెలుపుకోసం కూడా కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం నాయకులు వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, సంగం మండలం నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి, పగడాల రఘురామయ్య, పర్వతాల వెంకటరత్నం,ఈశ్వరయ్య, తదితరులున్నారు.

## అమరా విజయలక్ష్మిని సత్కరించిన వాసవీ మహిళలు



కావలి, మార్చి 18 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కావలి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అమరా విజయలక్ష్మిని వాసవీ క్లబ్ మహిళలు ఘనంగా సత్కరించారు. సోమవారం అమరా నివాసానికి వెళ్లి ఆమెను దుశ్శాలువాలతో, పూలబొకెలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ మహిళలు అనుమాలశెట్టి వాసవి, వాయిగండ్ల స్వర్ణ, తటవర్తి మాధవి, అమరా మాధవి, పబ్బిశెట్టి రాధ, నల్లూరు లక్ష్మి, వేముల వెంకట జ్యోత్స్న, వేముల వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పదకాలతో అందరికి లబ్ది...మేకపాటి



జలదంకి, మార్చ్18, ప్రభాతవార్తఃముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజోపకార పదకాలు ప్రవేశపెట్టి కుల మతాలకతీతంగ అందరికి లబ్దిచేకూరేలచేశాడని ఉదయగరి నియోజకవర్గ వైకాప అభ్యర్ధి మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.జలదంకి మండలం కృష్ణాపాడు,సోమవరప్పాడుబోయిలపాడులలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగ ఆయాగ్రామల పార్టీనాయకులు చేవూరి శ్రీనివాసులరెడ్డిడాకా గోపాల్‌రెడ్డి,వాసిపల్లి పద్మనాభరెడ్డిల ఆద్వర్యంలో పార్టీ కార్యకర్తలు,అభిమానులు డప్పు వాయిద్యాలమద్య ఘన స్వాగతం పలికారు.అడుగ డుగున పూలవర్షం కురుపిస్తు జైజగన్,జై రాజగోపాలరెడ్డి వంటి నినాదాలతో హోరెత్తించారు.పెద్ద సంఖ్యలు మహిళలు హాజరై హారతులిచ్చి తమమద్దతు జగనన్నకేనంటు కుండబద్దలు కొట్టారు.ఈసందర్భంగ మేకపాటి మాట్లాడుతు అభివృద్ది చేసి చూపించిన ఘనత మనజగనన్నదేననిఅన్నారు.మరింత అభివృద్ది సంక్షేమ ఫలాలు ప్రజలందరికి చేరాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగ చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు.మహిళామ తల్లులకు పెద్దపీటవేసిన జగనన్నను ప్రతి మహిళ మద్దతులివ్వాల్సిన అవసరం వుందని పిలుపునిచ్చారు.అభివృద్ధికే పట్టంకట్టాల్సిన అవసరం వుందని చెప్పారు.ఎర్రటి ఎండను కూడా లెక్కచేయకుండ పేదప్రజలు పెద్దసంఖ్యలో స్వశ్చందంగ ఈప్రచారకార్యక్రమంలోపాల్గొని చూపించిన అభిమానానికి మేకపాటి ముగ్దుడైనాడు.అందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేసి అక్కనచేర్చుకున్నాడు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,నేతలు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,ఎస్‌వి శేషారెడ్డి,దేవరపల్లి మధురెడ్డి,రావి ప్రసాద్‌నాయుడుగుర్రం జగ్గయ్యానాయుడు,కమ్మవారిపాళెం సర్పంచ్ సతీష్‌బాబు,బివి కృష్ణారెడ్డి,ఎరుకలరెడ్డి,చేరెడ్డి మస్తాన్‌రెడ్డి,గుమ్మిడి రమేష్,ఆయేష,కోటా వెంకటరమణారెడ్డి,వంటేరు గోవర్దన్‌రెడ్డి,తుమ్మల శ్రీకాంత్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.